LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్ రైతు

D.R. UTTHAMA ★★★ HOTEL
డి.ఆర్. ఉత్తమలో వింటర్ ఆఫర్
- వెజిటేరియన్ మీల్స్ (మధ్యాహ్నం మాత్రమే) Rs. 45/-
- అందరికీ అందుబాటులో ఎన్నో రకాల నాన్‌వెజ్ ఐటమ్స్
- ప్రతి రోజు మధ్యాహ్నం బఫేలంచ్ మరియు ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషాలిటీస్‌తో బఫే లంచ్ రూ. 160/- లే.

Phones : 2317777 -10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 73 | సంచిక : 51 | 20.12.2002 శుక్రవారం | 12 పేజీలు | విడిప్రతి : రూ.3.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# ఆల్మట్టి నీరు నెల్లూరుకు ఎందుకు అడగరు?

## నీటి లెక్కలపై ఎవ్వరి మధ్య ఏకాభిప్రాయం కుదరని ఐఎబి సమావేశం

చారెడు నీళ్లతో బారెడు నేల తడపడమెట్లా అన్న చిక్కు సమస్యను ఛేధించడానికి ఈ రోజు (20తేది) ఆర్భాటంగా ఏర్పాటైన నీటిపారుదల సలహా సంఘం సమావేశం ఏ నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి రైతాంగం పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.మూడు రోజుల నుంచి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ నేతలు రైతులను సమీకరిస్తున్నారన్న సమాచారం తెలియడంతో అధికారులు చాలా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. నెల్లూరు టౌన్ చుట్టుప్రక్కల పల్లెల నుంచి రైతులు ఏ వాహనాలు ఎక్కకుండా వారి వారి వూళ్లలోనే పోలీసును పెట్టి, బిగదొక్కేశారు. టౌన్‌కు చేరిన రైతులను కూడా సరిహద్దులలో నిలిపివేశారు. సమావేశం జరిగే కలెక్టరేట్ కాంపౌండ్ చుట్టూ విపరీతంగా పోలీసు పహారా 144 సెక్షన్ నిషేధాలు కూడా విధించారు. ఈ అడ్డంకులన్నింటినీ తప్పించుకొని అప్పటికీ నాలుగైదు వందల మంది రైతులు కలెక్టరేట్ చేరుకొన్నారు. వారి తరఫున సిపిఎం జాతీయ కార్యవర్గ సభ్యుడు జక్కా వెంకయ్య.

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిసి సుదీర్ఘ నివేదిక సమర్పించారు. సోమశిలలో కాని, ఇతరత్రా చెరువులలో కాని ఇరిగేషన్ అధికారులు చెప్పేకంటే అధికంగానే నీరు వుందని; అందువల్ల నీటి విడుదలపై అనవసర నిర్బంధాలు లేకుండా అందరికీ విడిచి పెట్టాలని కోరారు.

సలహా సంఘ సమావేశంలో కూడా దీనిపై సుదీర్ఘ చర్చ జరిగింది. రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య అధికారులపై విరు చుకపడ్డారు. ఇరిగేషన్ అధికారులు కాంట్రాక్టర్లకు పనులు పంచి మామూళ్లు తీసుకోవడమే తప్ప, రైతులకు నీళ్లు పంచే విషయాన్ని మర్చిపోయారని తిట్టిపోశారు వీరు. నీటి నిల్వ గురించి అధికారులు ఇచ్చిన సమాచారం మొత్తం తప్పుల తడిక అని తమ లెక్కలతో నిరూపించారు. జిల్లాలో ఏ ఏ వనరుల క్రింద ఎంత విస్తీర్ణంలో ఏ ఏ పంటలు సాగులో వున్నాయి; అందులో ఏ పంట ఏ దశలో వుంది; ఎంత నీరు కావాలి అనే సమాచారం సేకరించకుండా వుత్తుత్తి కాకి లెక్కలతో నిర్ణయాలు తీసుకోవడం కుదరదని రామనారాయణరెడ్డి గట్టిగా వాదించడంతో - మంత్రి కూడా అం దులో సహేతుకత వుందని అంగీకరించారు. రామనారాయణరెడ్డి కోరిన ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఇప్పుడేసి వున్న పంటల వివరాలు సేకరించి ఆ తర్వాత నీటి విడుద లపై నిర్ణయం తీసుకుందామని అందరూ అభిప్రాయ పడడంతో సమావేశం వాయిదాపడింది. బహుశా రేపు 23 లేదా 24తేదులలో మళ్లీ సమావేశం జరగవచ్చు. ఇదే రోజు అన్నీ రాజకీయ పార్టీ ప్రతినిధులు, రైతులతో ఒక అఖిల పక్ష సమావేశం పెట్టాలని కూడా తీర్మానించారు.

సమావేశంలో నీటి లెక్కలపై ఎవరి మధ్యా ఏకాభిప్రాయం కుదరలేదు. ఇరిగేషన్ అధికారులు పాత కాకి లెక్కలే చదివి వినిపించారు. సోమశిలలో వున్నది కేవలం 13.270టిఎంసిలు మాత్రమే కాబట్టి; మొదట చెప్పిన నెల్లూరు, కోవూరు డెల్టాలలోని లక్షా40వేల ఎకరాలకు నీరు ఇవ్వడమే కష్టమని; అందువల్ల కనుపూరు, కావలి దక్షిణ, ఉత్తర కాలువలకు నీరు ఇచ్చే ప్రసక్తి ఉదయించదని వారి వాదన. తాము ఇచ్చిన నీటి లెక్కలు సక్రమమని నిరూపించుకోవడానికి ఇటీవల 0.465టిఎంసిల నీటిని నెల్లూరు ఆనకట్ట వరకు వదిలి చూశారట. అందులో సగం 0.232టిఎంసిలు, కూడా గమ్యం చేరలేదట; దీనిని బట్టి నీటి ఆవిరి, నదిలో జరిగే నష్టం తదితరాలపై తాము వేసిన లెక్కలు శాస్త్రపరంగా వున్నాయని చెప్పారు వీరు. అయితే ఎండిపోయిన నదిలోకి కొద్ది కొద్దిగా నీరు వదలిపెడితే

తరువాయి 7వ పేజీలో


# శ్రద్ధాంజలి



జననం: 2.5.1932 | మరణం: 15.12.2002

## కోటెమిరెడ్డి హరిహర రెడ్డి గారు

ఆశే మృత్యువై వెలిశావు మా ఇంట, అజాత శత్రువని పిలిచారు ప్రతినోట మీ పిలుపు, పలుకు, ఏక అపురూపం మా మదిలో, ఎన్నటికి పదిలం మీ ప్రతిరూపం మీ ఆశయ సిద్ధి కోసం చేస్తాము నిరంతర పోరాటం, మీ స్ఫూర్తితో సాగిస్తాం ఈ జీవన సమరం. మీ జ్ఞాపకాలను, మీతో గడిపిన మధుర క్షణాలను నెమరువేసుకొంటూ శోకతప్త హృదయాలతో...

మీ భార్య: కోటిమిరెడ్డి నాగభూషణమ్మ

కుమారుడు - కోడలు: కోటిమిరెడ్డి శ్రీధర్‌రెడ్డి - అనిత
కుమార్తెలు - అల్లుళ్ళు: శోభారాణి - యరబోలు శ్రీనివాసులురెడ్డి :: రజనిరెడ్డి - కొడవలూరు ధనుంజయరెడ్డి
మనుమలు - మనుమరాళ్ళు: వై.స్వరూప్‌రెడ్డి, కె.దీపక్ రామరెడ్డి, కె.అశ్వతరెడ్డి, కె.వికాష్‌రెడ్డి, కె.దివ్యారెడ్డి, వై.శ్రీవినీల

24-12-2002 మంగళవారం నిలుపు :: 25-12-2002 బుధవారం పెద్దకర్మ
పవ్వేరు గ్రామములోని మా స్వగృహము నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలుపడమైనది.

Registered : RN 1156 / 57

No. Plg. / RNP / 52 / 8 / 2000



# శ్రద్ధాంజలి



మమతానురాగాలు మాకు పంచి మా హృదయాలలో చెరగని ముద్ర వేసిన మా ఇంటి వెలుగు

## శ్రీమతి నాయుడు ప్రతిమ గారు

14.12.2002తేది శనివారము స్వర్గస్తులైనారు. ఆమె పవిత్ర ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

### ఉత్తరక్రియలు

**25.12.2002తేది బుధవారం - శిలాప్రతిష్ట**

**26.12.2002తేది గురువారం - పెద్దకర్మ**

హైదరాబాద్, బంజారాహిల్స్ రోడ్ నెం:12, ప్లాట్ నెం:621లోని మా స్వగృహమునందు జరుగును.

తెలియజేయడమైనది.

**నాయుడు నారాయణరెడ్డి** భర్త

**మరియు కుటుంబ సభ్యులు**

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.